

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,7 నవంబర్ 2025

8 పేజీలు


## పేదవారికి ఆర్థిక భరోసా
# ముఖ్యమంత్రి సహాయనిధి

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికభరోసా కల్పిస్తుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్స్28 మంది లబ్ధిదారులకు గురువారం శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం నందు సుమారురూ.28.52లక్షలచెక్కులుబాధిత కుటుంబాలకు అందజేశారు.ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నిలుస్తున్నారని, ప్రజలకుసంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణే

- తరువాయి 2లో..

## ప్రత్యేక సమగ్ర సవరణకు
# అధికారులు సన్నద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్–ఎస్ఐఆర్) ప్రక్రియపైపూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని పూర్తి సన్నద్ధతతో ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు.గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి హాజరైయ్యారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని కీలక సెక్షన్లు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రాధాన్యత, గత ఎస్ఐఆర్ (2002), సమగ్ర సవరణ ప్రక్రియలో భాగస్వామ్య పక్షాలు,బూత్‌లెవెల్ అధికారి (బీఎల్‌వో) బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ), ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు తదితరుల పాత్ర, ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్), ఇంటింటి సందర్శన, పరిశీలన తదితర అంశాలతో పాటు రాజకీయపార్టీల భాగస్వామ్యం గురించి సీఈవో వివేక్ యాదవ్.. జిల్లాల కలెక్టర్లకు వివరించారు. వీసీఅనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. సన్నద్ధతలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని ముఖ్య దశలపై అధికారులు పూర్తిస్థాయి అవగాహన

- తరువాయి 2లో..

## గిరిజనులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు

**- ఐటీడీఏ పివో స్మరణ్‌రాజ్**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. బిర్సాముండా 150వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని మారేడుమిల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ నెల ఒకటో తేదీ నుండి ఈనెల 15వ తేదీ వరకు ఈ ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో గిరిజనహక్కులకోసం, భూములపై హక్కుల కోసం బిర్సా ముండా ఎంతో కృషి చేశారని, ఇందుకు ప్రతి గిరిజనుడు బిర్సా ముండాను గుర్తుపెట్టుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. పీఎం జన్మన్, ఆది కర్మయోగి, జూగా కార్యక్రమాలు ద్వారా మారుమూల గ్రామాలలో గిరిజనులకు అభివృద్ధిఫలాలు అందే విధంగా కేంద్ర,

- తరువాయి 2లో..

## ఐ లవ్ యూ రావులపాలెం త్రీడీ లైటింగ్‌తో
# రావులపాలెంకు నూతన శోభ

- ఒకవైపు కోనసీమ ముఖద్వారం
- మరోవైపు వాడపల్లి ముఖద్వారం
- పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు







**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన "ఐలవ్‌యూ రావులపాలెం" త్రీడీ లైటింగ్ రావులపాలెంకు ప్రత్యేకశోభను తెచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఈత్రీడీ లైటింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చారిత్రాత్మకమైన కళా వెంకట్రావు సెంటర్‌లో ఆధునిక త్రీడీ లైటింగ్ ఏర్పాటు రావులపాలెం అభివృద్ధిలో కొత్త ఒరవడికి నాంది పలికిందన్నారు.దూరప్రాంతాల నుంచి ఆర్థిక, వ్యాపార కార్యకలాపాల కోసం రావులపాలెంకు అనేక మంది వస్తూ ఉంటారని, ఈ ప్రాంతం ఆతిథ్యానికి ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతీయ రహదారిపై వెళ్లేప్రయాణీకుల దృష్టిని ఈ త్రీడీ లైటింగ్ ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన కాటన్ మహాశయుడి విగ్రహంతో ఏర్పాటు చేసిన కోనసీమ ముఖద్వారం ఆధునీకరణతో నూతనరూపాన్ని సంతరించుకుందని చెప్పారు.అదే విధంగా

- తరువాయి 2లో..

# ఆసుపత్రి అభివృద్ధి,సిబ్బంది బలోపేతం అంశాలపై చర్చ

**డీఎంఈని మర్యాదపూర్వకంగా కలిసిన జిజిహెచ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జిజిహెచ్) ఇంచార్జి సూపరింటెండెంట్ డా.పి.వి.వి.సత్యనారాయణ గురువారం విజయవాడలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయంలో డీఎంఈ డా.జి.రఘునందనరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాజమహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, వైద్యసిబ్బంది బలోపేతం, ఆధునికపరికరాల అందుబాటు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఆసుపత్రిలో సేవల నాణ్యతను మరింత పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సూపరింటెండెంట్ సమగ్ర వివరాలు సమర్పించారు. తూర్పుగోదావరిజిల్లా జిజిహెచ్ ఇంచార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా డీఎంఈ వారిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు డా.పి.వి.వి.సత్యనారాయణ తెలియచేశారు.

# హైకోర్టు ఆదేశాలతో 5కోట్లు విలువైన వాడపల్లి వెంకన్న ఆలయ భూములు స్వాధీనం





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి వంట నౌకరీ భూములను దేవస్థానం అధికారులు గురువారం తిరిగిస్వాధీనం చేసుకున్నారు.వాడపల్లి గ్రామం లోని రెండు సర్వే నెంబర్లలో సుమారు ఐదు కోట్ల రూపాయలు విలువ చేసే సుమారు 7 ఎకరాల 20 సెంట్లు భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వాడపల్లి గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన సుమారు ఐదు కోట్ల భూమిని వంట నౌకరీ క్రింద కేటాయించారు. వంట నౌకరీ కొరకు ఇచ్చినభూమినివారుసరిగానిబంధనలుపాటించకపోవడంతో సి.సి.ఎల్.ఏ వారి ఉత్తర్వులు మేరకు ఆలయ దేవస్థాన అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాడపల్లి గ్రామంలోని 27/2 సర్వే నెంబరులో 2 ఎకరాల 60 సెంట్ల భూమి, 48/4ఎ సర్వే నెంబరులో 4 ఎకరాల 61 సెంట్లు భూమిని గతంలో వంట నౌకరి నిమిత్తం ఇవ్వడం జరిగిందని అయితే సదరు వ్యక్తులు వంట నౌకరి సరిగా చేయనందున సీసీఎల్‌సి వారి ఉత్తర్వుల మేరకు తిరిగి భూములను దేవస్థానం అధికారులు పోలీసులు సహకారంతో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గౌరవ హైకోర్టు మరియు సిసిఎల్ఏ ఇచ్చిన తీర్పుతోఈభూములు స్వాధీనం చేసుకున్నట్టు దేవస్థాన అధికారులు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ వి.సత్యనారాయణ, ఎస్ఐ ఎస్.రాము, మండల రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఫౌండేషన్‌కు డా.రామకృష్ణచే రూ.లక్ష విరాళం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విజయనగరంలో జరిగిన రోటరీ ఫౌండేషన్ సెమినార్ సందర్భంగా రోటరీ గోల్డెన్ జూబిలీ ఫౌండేషన్ చైర్మన్ డా.ఎస్.సి.హెచ్.ఎస్.రామకృష్ణ దిరోటరీ ఫౌండేషన్‌కు ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన చెక్కును ఆయన డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.కళ్యాణ్ చక్రవర్తి మరియు డిస్ట్రిక్ట్ రోటరీ ఫౌండేషన్ చైర్మన్ పిడిజి డా.ఎస్.వి.ఎస్.రావుకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డా.రామకృష్ణ మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ విద్య, ఆరోగ్యం,తాగునీటి ప్రాజెక్టులు,శాంతి స్థాపన మరియు పేదరిక నిర్మూలన వంటి ప్రపంచవ్యాప్త సేవా కార్యక్రమాల్లో అగ్రగామిగా నిలుస్తోందని, ప్రతిరోటేరియన్ తమ సామర్థ్యానికి తగిన విధంగా ఫౌండేషన్‌కు విరాళం అందించి,సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని కోరారు. మనమందరం కలిసి పని చేస్తే ఒక మంచి ప్రపంచం సాధ్యమవుతుందని, ప్రతివిరాళం చిన్నదైనా పెద్దదైనా ఎందరి జీవితాలను వెలిగించగలదని ఆయన అన్నారు.రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా.గోపినాథ్ మాట్లాడుతూ తమక్లబ్ పూర్వాధ్యక్షులైన డా రామక్రిష్ణ లక్ష విరాళం ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు.కార్యదర్శి డా.సానా ప్రవీన్,అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, కోశాధికారి ఉదయ్ చక్రవర్తిలతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

# నేడు బిజెపి ఆధ్వర్యంలో 'వందేమాతరం' గీతాలాపన కార్యక్రమం

**- గాంధీనగర్ పార్కులో సాయంత్రం 4 గంటల నుండి**

**- ముఖ్య అతిథిగా విచ్చేయనున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్**


**కాకినాడ, మేజర్ న్యూస్ :** జాతీయ గీతం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సామూహికంగా 'వందేమాతరం' గీతాన్ని ఆలపించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాకినాడ గాంధీనగర్ పార్కులో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు జరిగే ఈ విశిష్ట కార్యక్రమానికి హాజరుకావాలని అందరినీ ఆహ్వాని స్తున్నట్లు ఎంపి సానా సతీష్‌బాబు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, విశిష్ట అతిథులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాధా మోహన్ దాస్ అగర్వాల్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పాల్గొంటారన్నారు. సుమారు 10,000 మంది విద్యా ర్థులు పాల్గొనే ఈ సామూహిక వందేమాతరం గీతం ఆలా పన కార్యక్ర మం 'స్వరాజ్యం - స్వదేశీ - సమైక్యత' నినాదాలతో దేశభక్తి స్ఫూర్తిని నింపనున్నదని, భారత మాత పట్ల గౌరవాభివందనంగా ఈ కార్యక్ర మంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## వెంకన్న నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి అయినవిల్లికి చెందిన గండి వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,11,116 లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్యఅన్నదాన పథకానికి గురువారం జంగారెడ్డిగూడెంకు చెందిన కూచిభొట్ల వేంకట ప్రభాకర కుమార్,సీతాకుమారి దంపతులు స్వామివారిని దర్శించుకొని రూ.15,001లు విరాళంగా అందించారు. దాతలకు అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. దాతలకు ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## 'స్కిల్ డిజైర్'తో జెఎన్టీయుకె ఎంవోయూ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, కాకినాడ (జేఎన్టీయూకే) మరియు హైదరాబాద్‌లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల మధ్య అవగాహన ఒప్పందం ది.06.11.2025 గురువారం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా జెఎన్‌టియుకె విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, ఇంటర్న్‌షిప్స్, స్వయం కోర్సులు, స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ కోర్సులను నిర్వహించడం జరుగుతుంది.

హైదరాబాద్‌లోని స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ & ఐటి స్కిల్స్ ప్రోగ్రామ్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ & సివిల్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ను అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాసరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, యూసీఈకే ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కో-ఫౌండర్ శ్రీకాంత్ ముప్పాల ఈసందర్భంగా జేఎన్టీయూ కేకు విచ్చేసి అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రవాస్, ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో మండల ప్రవాస్ కార్యక్రమం మరియు ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమాలను ఏర్పాటు మండలం నెల్లిపాక గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ తరఫున ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.వి.ప్రసాద్ పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా మండల కమిటీలు, శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ కమిటీలను పరిశీలించడం జరిగింది.మండలంలో పార్టీ బలోపేతానికి చేయవలసిన కార్యక్రమాలను నాయకులు కార్యకర్తలతో కలిసి చర్చించడం జరిగింది.రాబోయే సంస్థాగత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయాన్ని మండల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలతో చర్చించడం జరిగింది. ఇంకా క్రియాశీలక సభ్యత్వలను చేయాలని సూచించడం జరిగింది. పార్టీ ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమాన్ని ప్రతి బూత్ లోనూ నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేసుకోమని చెప్పడం జరిగింది. తదుపరి మహిళా నాయకురాలు తెల్లం. సమ్మక్క భారతీయ జనతా పార్టీ దేశంలో చేసే అభివృద్ధి, సంస్కరణలు చూసి ఆకర్షితులు అయి ఈ రోజు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. తదనంతరం ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటింట స్వదేశీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి కరపత్రాలు పంచి, స్టిక్కర్లు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముడే సతీష్ కుమార్ నాయక్, ఎస్సీ ముఖ్య జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు, రంపచోడవరం మార్కెట్ కమిటీ మెంబర్ గంధం జయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేష్, మండల కార్యదర్శులు కుంజా రమేష్, బుయ్యన సాయి, రెడ్డి. రవికుమార్, దేగల ముత్యాల రావు, నాంపల్లి రమేష్,గుండుపూడి రమేష్, కార్యకర్తలు కోర్సా. రామకృష్ణ, గుండి నాగిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇసుక అక్రమ రవాణాపై ఎటపాక తహసీల్దార్‌కు వినతి పత్రం



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** గుండాల స్టాక్ పాయింట్ నుంచి తెలంగాణ రాష్ట్రం భద్రాచలానికి ఇసుకను రవాణా చేస్తున్నారు అని, ఈ అక్రమ రవాణాను అరికట్టాలి అని ఎటపాక తహసీల్దార్ శ్రీనివాస్‌కు గురువారం ఆదివాసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేసారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల ఇసుక స్టాక్ పాయింట్ నుంచి కొంతమంది ఇసుక అక్రమార్కులు ఇసుకను భద్రాచలానికి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అని, కూటమి ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం అతి తక్కువ ధరకే ఇసుకను విక్రయిస్తుంటే కొంతమంది ఇదే అదునుగా చేసుకొని ఇసుకను తెలంగాణకి తరలిస్తున్నారు అని, ఆధార్ పేరుతో లబ్ధిదారులకు అదించాల్సి ఇసుక పక్కదారి పడుతుంది అని. దీని వలన నిజమైన లబ్ధిదారుడు నష్టపోతున్నాడు అని, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని, అక్రమ రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎటపాక తహసీల్దార్ శ్రీనివాస్‌ను ఆదివాసీ నాయకులు కోరడంజరిగింది.ఈ కార్యక్రమం లో ఆదివాసీ నాయకులు సరియం నాగేశ్వరావు, బొగ్గ శ్రీనివాస్, ఇర్ప శ్రీను పాల్గొన్నారు.

# చలమలశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన జమ్మలమడక నాగమణి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పితృ వియోగంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న చలమలశెట్టి సునీల్ కుటుంబాన్ని పరామర్శించారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి. గురువారం మచిలీపట్నంలోని చలమలశెట్టి సునీల్ నివాసంలో ఏర్పాటు చేసిన చినరోజు కార్యక్రమానికి నాగమణి రామశర్మలు దంపతులు హాజరయ్యారు. ప్రముఖవైద్యులు చలమలశెట్టి సురేంద్రనాథ్ సమాజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని ఈ సందర్భంగా నాగమణి ఆయన్ను గుర్తు చేసుకున్నారు.

ఆయన అకాల మరణంతో చలమలశెట్టి కుటుంబంతో పాటు సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసారు. చలమలశెట్టి సునీల్‌తో పాటు ఆయన సోదరులను నాగమణి రామశర్మ దంపతులు పరామర్శించి ధైర్యం చెప్పారు. తమ అభ్యున్నతికి, ఉన్నత స్థితికి ప్రతినిత్యం పరితపించిన వ్యక్తిగా తమ జీవితాల్లో తన తండ్రి సురేంద్రనాథ్ చెరగని ముద్రవేసారని తెలిపిన సునీల్ భావోద్వేగానికి లోనయ్యారు. కాకినాడ జిల్లా నుంచి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా,



మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరి సహా పలువురు ముఖ్యనేతలు చలమలశెట్టి సునీల్ సోదరులను కలిసి తమ సానుభూతి తెలియచేసారు.

# బిఎల్‌ఓలకు గుర్తింపు కార్డులు పంపిణి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలోని బిఎల్‌ఓలకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల కమీషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులను తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి చేతుల మీదుగా గురువారం అందజేశారు.

ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మి తెలుపుతూ పెద్దాపురం నియోజకవర్గంలో ఉన్న 201 పోలింగ్ బూత్‌లకు సంబంధించి బిఎల్‌ఓలకు ఎన్నికల కమీషన్ ద్వారా గుర్తింపు కార్డులు వచ్చాయని, వాటిని బిఎల్‌ఓలకు పంపిణీ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి లక్ష్మి కుమారి, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ కమిషనర్‌ని కలిసిన కార్పొరేషన్ చైర్మన్

**అమరావతి, నరసాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు వారికి కావలసిన పనిముట్లు తదితర విషయాలకు సంబంధించిన వివరాలను మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్‌కు మత్స్య శాఖ అభివృద్ధికార్పొరేషన్ కొల్లు పెద్దిరాజు అందజేశారు. గురువారం అమరావతిలోనిఆయనకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల సమస్యలను తీర్చి మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడే విధంగా చేయాలని కోరారు. వారి అవసరాలు త్వరగా తీర్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

# సమాజం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి - ఎస్సై మౌనిక



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్‌పి జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు పర్యవేక్షణలో సిఐ విజయ్‌శంకర్, ఎస్సై వి.మౌనికల ఆధ్వర్యంలో పెద్దాపురంలో ఎస్‌కెకెఎం కళాశాల నందు విద్యార్థులకు సమాజం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మౌనిక విద్యార్థులతో మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలకు గురి కావద్దని, కాలేజిలకు వెళ్ళే దారిలో ఎవరైనా ఆకతాయిలు ఏడిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, చదువుకునే వయసులో ఏవరి చేతిలో మోసపోకూడదని, తల్లితండ్రులతో తప్ప ఎవరితో ఎక్కువ మాట్లాడ వద్దని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# పారిశ్రామిక ప్రగతిలో మహిళలు భాగస్వాములు కావాలి

**- యువత పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేయాలి**

**- రావులపాలెం అవగాహన సదస్సులో**

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** యువత, మహిళలు పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేసి,ప్రభుత్వంఅందిస్తున్నపథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెం శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపంలో ఎంఎస్‌ఎమ్ అవగాహన సదస్సు జరిగింది. డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎమ్‌ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు,ఎంపీడీవో చాగంటి సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్థానిక వనరులను వినియోగించి కొబ్బరి,అరటి, చేపల ఉత్పత్తుల ఆధారిత అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు.యువత తమ కాళ్లపై తాము నిలబడాలి, ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. గ్రామీణ యువత, మహిళలు పరిశ్రమలు స్థాపించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐపీఓ ఏర్పాటు చేసి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తాం అని ఆయన చెప్పారు. ఎంఎస్‌ఎమ్‌ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎమ్‌ఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృత్తి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

**- రూ.20 లక్షలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు మిషన్‌లు అందజేత**
**- ఇసుజు కంపెనీ ప్రతినిధులను అభినందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలతోనే ఉన్నతమైన భవిష్యత్తు సాధ్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఓనో సుంగ్ (జపాన్) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద సమకూర్చిన మూడు అధునాతన బిఎస్-6 మిషన్లను బట్లపాలెం, ముక్తేశ్వరం, ద్రాక్షారామం పాలిటెక్నిక్ కళాశాలలకు ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం అందజేశారు. రామచంద్రపురం ఉపాధికార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమానికి ఇసుజు ప్రతినిధులు, ఉపాధి కార్యాలయం సీఈఓ రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడారు. రామచంద్రపురం నియోజవర్గంలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్‌తోపాటు, వారి ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇప్పటివరకు 29 జాబ్ మేళాలు నిర్వహించామన్నారు. మంత్రి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ ప్రతినిధులు అందజేసిన ఈ మిషన్ల ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ను మెరుగుపరచుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ మాటను గౌరవించి మిషన్లు అందించిన కంపెనీ ప్రతినిధులను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వహామీ సూపర్ సిక్స్‌లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పన దిశగా కృషి జరుగుతుందన్నారు. ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా మంత్రి సుభాష్ సూచనల మేరకు ఈ మిషన్లు అందించడం జరిగిందన్నారు. నియోజవర్గ ప్రజలు, యువత పట్ల బాధ్యత కలిగి మంత్రి సుభాష్ చేస్తున్న సేవలు అభినందనీయమనికంపెనీ ప్రతినిధులు ప్రశంసించారు. సమాజ సేవలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ బాసటగా నిలుస్తూ సేవలు అందించడం పట్ల కంపెనీ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కంపెనీలో ఆంధ్రప్రదేశ్ నుంచి 83%మంది ఉద్యోగులు పనిచేయడం విశేషం అన్నారు. ఉద్యోగం, ఉపాధి, నిరుద్యోగ నిర్మూలన, కోసం నిత్యం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి సుభాష్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, కవలనానాజీ, ఏసుదాస్, పాలిటెక్నిక్ కళాశాలల సిబ్బంది, ఉపాధి కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ శేఖర్‌రెడ్డి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని డిప్యూటీ ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి అన్నారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తడిచెత్త-పొడిచెత్త వేరు చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ పనులను మండలంలోని గోరింట, వడ్లమూరు గ్రామాలలో గురువారం పరిశీలించారు. దీనిలో భాగంగా పలు వీధులలో పారిశుద్ధ్య సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనుల నిర్వహణతో పాటు ఇంటింటి చెత్త సేకరణ పనులు ఆయన నిర్వహించి ప్రజలనడిగి తెలుసుకోవడం జరిగింది.

దీనిలో భాగంగా డ్రైన్లను పరిశీలించి మాట్లాడుతూ ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా ఆరోగ్యకరంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరి బాధ్యత అవసరమని ఆయన తెలిపారు. అలాగే గ్రామాభి వృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని ప్రతీ ఒక్కరూ ముందుకు వస్తే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా గ్రామ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన, చైతన్యం కల్పించారు. అనంతరం ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నుల వసూళ్ళు, పెండింగుల సర్వేలపై సమీక్షించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ ఈశ్వరరావు, పారిశుద్య సిబ్బంది ఉన్నారు.

# భవిత సెంటర్‌కు రూ.3 లక్షల ఫిజియోథెరపీ పరికరాలు పంపిణీ



**- భవిత కేంద్రంకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం**
**- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం భవిత కేంద్రానికి రూ.3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం గురువారం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు ఇసుజు మోటార్స్ ఇండియా ద్వారా భవితా కేంద్రమునకు సిఎస్ఆర్ నిధుల నుంచి సమకూర్చారు. ఈ పరికరాలను ఇసుజు కంపెనీ ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందించారు. ఈ పరికరాలు అందించడం ద్వారా మండలంలో ఉన్న తీవ్రస్థాయి, మంచానికే పరిమితమైన దివ్యాంగ పిల్లలకు మరుగైన ఫిజియోథెరపీ సేవలు మండల భవిత కేంద్రం ద్వారా అందించే అవకాశం కలుగుతుందని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రైవేటుగా ఫిజియోథెరపీ సేవలు పొందుతూ చాలా వ్యయాన్ని హెచ్చించడం జరిగిన కుటుంబాలకు ఇది ఊరటగా ఉంటుందని అన్నారు. మండలంలో ఉన్న ఫిజియోథెరపీ సేవలను అవసరమైన పిల్లలందరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ ప్రతినిధులు శంకర్ శ్రీనివాస్, ఓనో సుంగ్ (జపాన్), సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం లు పాల్గొని భవిత సెంటర్కు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి సత్యనారాయణ, ఎంఈఓలు వీర రాఘవ రెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, మండల ప్రజాపరిషత్ అధికారిని పద్మజ్యోతి, ఎస్‌కేపిపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, గోవిందు, ఏసుదాసు, భవిత కేంద్రం సిబ్బంది, మండల ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధ్వ కార్తీక పూజలు



**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** ఆంధ్ర మధ్వ సమాఖ్య ఆధ్వర్యంలో కార్తీక సమారాధన ఉత్తరాధి మఠాధిపతులు శ్రీసత్యాత్మతీర్థ స్వామిజీ ఆశీస్సులతో ధాత్రి హొమం అతి ఘనంగా ఉత్తరాది మఠం ప్రాంగణంలో సుధా పండితులు విజయ సింహాచార్ దంపతులిచే నిర్వహించబడింది. పురోహితులు చంద్ర కిరణాచారి చేయించారు. ఈ ఉభయగోదావరి జిల్లాలో ఉన్న మధ్వ గృహస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మఠ ప్రాంగణంలో వున్న శ్రీసత్యాధీశ మరిము శ్రీసత్య జ్ఞాన తీర్థుల మూలబృందావనాలకు విజమసింహాచార్‌చే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. న్యాపతి సుబ్బారావు, కాకుళవరపు భరణి కుమార్, సాల్వ పంతుల రాఘవేంద్రరావు, మజుందార్ రామారావు, జమ్మి వెంకటకృష్ణారావు, శేడింబి నాగరాజారావు, కందాలం జయ రామారావు, పొద్దుటూరు వెంకట సత్యనారాయణ, న్యాపతి రవీంద్ర, యాతగిరి వెంకట సుబ్బారావు, పవన్, సారంగి ఆదిత్య, చట్టి హనుమంతరావు, మారేమండ ఆనందరావు, కుమార్, కందాలం నరసింహారావు, కందాలం శ్రీనివాసరావు, శ్రీ ద్రోణం రాజు కిషోర్, కోటి వెంకట కృష్ణారావు, బారు రామకృష్ణారావు, బాలప్ప రాంప్రసాద్, అధిక సంఖ్యలో గృహస్థులు పాల్గొన్నారు. వచ్చిన గృహస్థలందరినీ కార్తీక సమారాధన కార్యక్రమ కన్వీనర్ చిల్లరికి వెంకట అనజీరావు అందరిని సాదరంగా ఆహ్వానించారు.శ్రీ విజయ సింహాచార్ ప్రవచనం చేస్తూ ఈ కార్తీకమాసంలో పౌర్ణమి రోజున దాని విశిష్టతను ఈ ధాత్రి హొమం ఎందుకు నిర్వహించాని అనే విషయాలపై వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్తీక వనభోజన సమారాధన కార్యక్రమం మల్లికి సత్రం నందు జరిగింది. ఆంధ్ర మధ్వ సమాఖ్య కార్యదర్శి కందాలం నరసింహ్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడానికి మధ్వహస్తులు అందరి తోడ్పాటు వల్ల విజయంతం చేయగలిగామని మరియు సుధా పండితులు విజయ సింహాచార్ ఎప్పటికప్పుడు సూచనలు సలహాలను అందిస్తూ విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని ధన్యవాదాలు తెలుపుకున్నారు.త్వరలో వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటుచేయాలని సంకల్పం ఉందని ప్రకటించారు.

# మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో కాటకోటేశ్వరం నుండి ఉనకరమిల్లి వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మత్తులు

**- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**





**నిడదవోలు, మేజర్‌న్యూస్ :** మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో నిడదవోలు రూరల్ మండలంలోని కాటకోటేశ్వరం నుండి ఉనకరమిల్లి వెళ్లే ప్రధాన రహదారికి అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. నాడు గుంతలమయమైన రహదారిపై ప్రయాణం చేయాలి అంటేనే భయపడే పరిస్థితి నుండి నేడు సాఫీగా ప్రయాణం చేసేలా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు అధ్వాన్నంగా మారిన ఆర్ అండ్ బీ రహదారిని స్థానిక పంచాయతీ సహకారంతో సకాలంలో అందుబాటులోకి తీసుకువచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# భక్తితో రండి... భద్రంగా వెళ్ళండి

**- అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ**
**- క్యూలైన్లలో భక్తులు క్రమశిక్షణగా వ్యవహరించాలి**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆలయాలలో భక్తుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టిందని, దీనిలో భాగంగా శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సులువుగా దర్శనం కల్పించడంతో పాటు వారి సౌకర్యార్థం దేవస్థానం వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు చేసిందని, దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలిపారు. భక్తులు దేవస్థానంలో పాటించవలసిన నియమాలతో పాటు ముఖ్యమైన రోజులలో దేవాలయాలలో పాటించవలసిన సూచనలపై దేవస్థానంలో మైక్‌ల ద్వారా, భక్తులకు ఎప్పుడు సమాచారం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

భక్తులు దేవుడు పట్ల భక్తి భావంతో ఆలయానికి వచ్చి, భద్రంగా తిరిగి వెళ్ళాలని, వారికి నిర్దేశించిన క్యూలైన్‌లలోనే దర్శనానికి వెళ్ళాలని, దర్శన సమయం గుర్తించి తదనుగుణంగా క్రమ శిక్షణగా వ్యవహరించాలని, దేవస్థాన సిబ్బంది సూచనలు పాటించాలని, రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు దర్శనం కోసం సహనంతో వేచి ఉండాలని, వృద్దులు,చిన్నపిల్లలు, మహిళలు ముందుగా దర్శనానికి వెళ్ళేలా సహకరించాలని, తోటి భక్తులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించకూడదని, తొక్కిసలాట, పెద్దగా గుమికూడిన పరిస్థితులు కనిపించిన వెంటనే దూరంగా వెళ్ళాలని, ఏదైనా అత్యవసర, అనుమానస్పద పరిస్థితిని గమనిస్తే వెంటనే సిబ్బందికి తెలియజేయాలని, దేవస్థాన ప్రాంగణంలో భక్తి, సహనం, క్రమశిక్షణతో మెలగాలని, అలాగే క్యూలైన్‌లలో వ్యతిరేక దిశలో ప్రవేశించకూడదని, పరుగులు తీయడం, తోసుకోవడం చేయరాదని, ముందున్న భక్తులను నెట్టకూడదని, రైలింగ్‌లు, బారికేడ్‌లను ఆనుకుని నిలవరాదని, గుంపులుగా చేరరాదని, సిబ్బంది సూచనలు పాటించాలని ఆమె తెలిపారు.

అలాగే సిబ్బందితో భక్తులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను స్పష్టంగా గుర్తించేలా బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే వివిధ మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసిందని తదనుగుణంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ తెలిపారు. కావున భక్తులు గమనించాలని ఆమె కోరారు. అలాగే దీనిలో భాగంగా భక్తులకు దర్శనం కల్పించే విధానంలో దేవస్థాన సిబ్బంది కూడా రాష్ట్ర ప్రభుత్వం పలు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని, తదనుగుణంగా సిబ్బంది వ్యవహరించాలని ఆమె తెలిపారు.

# పరిశ్రమలకు ఇచ్చే ఇన్సెంటివ్‌ల విషయంలో వ్యత్యాసాలు భావ్యమా..?

**- రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు అందర్నీ ఒకేలా చూడాలి**
**- రవళి స్పిన్నర్స్ అధినేత, శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్**



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభత్వం నుంచి పరిశ్రమలకు ముఖ్యంగా స్పిన్నింగ్ పరిశ్రమలకు రావలసిన ఇన్సెంటివ్స్ లో కొంత భాగం దీపావళికి ముందు విడుదల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత విడుదల చేశారని అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రవళి స్పిన్నర్స్ అధినేత, శాసన మండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ అన్నారు. నవంబర్ 6వ తేదీ గురువారం పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో రవళి స్పిన్నర్స్ ఆవరణలో మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన పరిశ్రమలుగా ఉన్న స్పిన్నింగ్ మిల్స్ ఆర్థిక భారాన్ని ఈ ఇన్సెటివ్స్ కొంత ఊరట కలిగిస్తుంది అన్నారు. అయితే కొంత మందికి ఒకలాగా మరికొంతమందికి వేరేలా, మరికొంత మందికి అసలు లేకుండా ఈ ఇన్సెంటివ్ లు ఇవ్వడం జరిగింది అని ఆయన ఆరోపించారు. ఈ ఇన్సెంటివ్స్ అప్లికేషన్ ప్రాధాన్యత బట్టి కాకుండా ఎవరకి ఎంతశాతం ఏవిధంగా నిర్ణయించారో అధికారులు చెప్పలేకపోతున్నారు అని ఆరోపించారు.92 సంస్థలకు, వాటి బాకీలలో 40 శాతం జమ చేసారు అన్నారు.

43 సంస్థలకు పాత బాకీలలో 20 శాతం జమ చేసారు అన్నారు.15 సంస్థలకు వాటి బాకీలలో 1 శాతం కూడా రిలీజ్ చేయలేదు అన్నారు. పరిశ్రమకు రావలసిన ఇన్సెంటివ్స్ లిస్ట్ పూర్తి స్థాయిలో ఫిక్స్ఐఉన్నప్పటికి ఇలాంటి వ్యత్యాసం ఎందుకు చుపించారో పరిశీలించావలసిందిగా కోరుతున్నాను అన్నారు. ఎంతో ప్రాధాన్యం ఉన్న 15 పరిశ్రమలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం,43సంస్థలకు 20 శాతం మాత్రమే ఇవ్వడం కూడా పారిశ్రామిక వర్గాలు ఆందోళనలో ఉన్నాయి.

# శివాలయం కొండపైకి రూ 6లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకి శంకుస్థాపన

**- ఎంపీపీ నిధులతో రహదారి వేయడం నా పూర్వజన్మ సుకృతం**
**- ఎంపీపీ గోము వెంకటలక్ష్మి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి శివాలయం కొండపైకి రూ 6 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి గురువారం భూమి పూజ, శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోమువెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రాచీన చరిత్ర కలిగి శివాలయం కొండపై వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల ఆలయం కు ఎంపీపీ నిధులతో సిసి రోడ్ ఏర్పాటు చేయడం నా పూర్వజన్మ సుకృత ఫలమన్నారు. నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష భాస్కర్ సిఫార్సు మేరకు గ్రీవెన్స్ ద్వారా రూ ఆరు లక్షల వ్యయంతోసిసి రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు.

సిసి రోడ్డు రెండు బిట్లుగా లబ్బర్తిఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజుకు 3 లక్షలు, స్థానిక ఎంపిటిసి కనిగిరి గంగా దుర్గకు మూడు లక్షలు గ్రాంటు మండల పరిషత్ నుండి ఇవ్వడం జరిగిందని వెంకటలక్ష్మి తెలిపారు. అనాధ కాలం నుండి మెట్ల మార్గం గుండా ఆ మహాదేవుని దర్శించుకుంటున్నారని ఇప్పుడు సిసి రోడ్డు నిర్మించడం వల్ల ఆ మహా దేవుని దర్శించుకోవడం అందరికీ అందుబాటు అవుతుందని దాట్ల వెంకటేశ్వరరాజు,మాజీ సర్పంచ్ సిహెచ్ అప్పారావు, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, సిహెచ్ శివ, సిహెచ్ సత్య చంద్రరాణి, గంగా దుర్గా, చుండ్రు లోవ లక్ష్మి,అడపా కామేష్, కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, వీరబాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి ఈశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్,మంతెన ముసలయ్య, ఆధ్య రమేష్ ముప్పన సురేషు,, చప్పా శీను, రాంబాబు,జనసేన సాయి, రాజా, మిర్యాల పార్వతి, వై శ్రీను,కూటమి నాయకులు, వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామ్రేడ్ అరట్ల కుటుంబసభ్యులకు సిపిఎం నాయకులు పరామర్శ



**పెరవలి,మేజర్‌న్యూస్ :** సీపీఎం కానూరు శాఖ సీనియర్ సభ్యులు కామ్రేడ్అరట్ల సూర్యనారాయణ నవంబర్ 5వ తేదీ బుధవారం ఉండ్రాజవరంలో జరిగిన యాక్సిడెంట్లో మరణించారు ఆయన మృతి పట్ల సీపీఎం తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నవంబర్ 6వ తేదీ గురువారం పెరవలి మండలం కానూరులోని ఆయన నివాస గృహానికి వచ్చి జోహార్లు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కానూరు ఆయన స్వగృహం వద్ద భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఇటీవల సీపీఎం గ్రామశాఖ సమావేశంలో కామ్రేడ్ సూర్యనారాయణ మాట్లాడుతూ కానూరు గ్రామంలో పార్టీని అభివృద్ధి చెయ్యటానికి నేను ముందుంటాను అన్న మాటలను గుర్తు చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని నష్టం అన్నారు. సీపీఎం సీనియర్ మండల నాయకులు సుబ్బారావు కామ్రేడ్ సూర్యనారాయణకి నివాళులు అర్పించారు.

## ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి సునీత నేతృత్వంలో కళాశాల లో బెస్ట్ ప్రాక్టీస్ కార్యక్రమాలలో భాగంగా సి హక్ కమ్యూనిటి హెల్త్ ఏవేరునెస్ కాంప్ కార్యక్రమాన్ని గురు వారం ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ మరియు ఆర్ఆర్‌సి ( రెడ్ రిబ్బన్ క్లబ్) ద్వారా ఏలేశ్వరం పట్టణంలో ఉచితంగా సామాన్య ప్రజలకు సుగర్, బిపి , బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించి ఫలితాలను వారికి ఇవ్వడం జరిగినది. సుమారు 100 మంది ఈ రక్త పరీక్షలను చేయించుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రగడ ప్రయాగ మూర్తి ఆర్ఆర్‌సి కొఅర్డినేటర్ డా మదీనా పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి .రామా రావు, సురేశ్ డా.శివ ప్రసాద్, వీర భద్ర రావు, డా.బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ, ధర్మ రాజు, దివ్య,రామలక్ష్మి కమల, కళావతి, పెద్ద సంఖ్యలో వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యిమంది స్వాములు, భవానీలకు భారీ అన్నవితరణ





**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ సర్పవరం గ్రామంలో వేంచేసి ఉన్న 500 సంవత్సరాల పురాతన శ్రీ భావ నారాయణ స్వామి ఆలయంలో సుమారు వెయ్యి మంది అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలకు గురువారం ఒకరోజు అన్న వితరణ కార్యక్రమం కొమ్మన సతీష్ మిత్రబృందంచే ఘనంగా జరిగింది. స్వాములందరూ ఆనందంగా భుజించి అన్నదాత సుఖీభవ అని దీవించారు.

# ఏజెన్సీలో హోమ్ స్టేల ద్వారా పర్యాటకాభివృద్ధి





### – ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. మారేడుమిల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద గిరిజన తెగలతో టూరిజం శాఖ ద్వారా హోమ్ స్టే అభివృద్ధిపై ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో టూరిజం పరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడైనా రెండు మూడు గదులతో గృహాలు ఉన్నవారు హోమ్ స్టే ఏర్పట్టు చేసుకొని వారికి రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడడం జరుగుతుందన్నారు. హోమ్ స్టే ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా గ్రామ సచివాలయాలలో, ఎంపీడీవో కార్యాలయములో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. హోమ్ స్టే ఏర్పాటు చేసే వారికి ఇళ్లలో వాడుతున్న కరెంట్ బిల్లులు మాదిరిగానే ప్రతి నెల కరెంట్ బిల్లు వస్తుందన్నారు. మహిళా సంఘాల ద్వారా హోమ్ స్టే ఏర్పాటు చేసుకున్న వారికి వెలుగు ద్వారా రుణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హోమ్ స్టే లు ఏర్పాటు కొరకు ఇప్పటివరకు 59 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. హోమ్ స్టే ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా సీసీ కెమెరాలు, నెట్ ఉంటే మంచిదన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి.సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అడవి ఎక్కువగా ఉన్నందున మైదాన ప్రాంతాలు నుండి ఎక్కువగా పర్యాటకులు వస్తున్నారని, అదేవిధంగా పర్యాటకులకు హోమ్ స్టేలో ఉండటానికి ఎక్కువగా ఇష్టపడతారన్నారు. అదేవిధంగా హోమ్ స్టేలో ఉన్నవారికి ఇళ్లల్లో చేసిన వంటకాలు ఎక్కువగా ఇష్టపడతారని అన్నారు. టూరిస్ట్‌లకు బయట రెస్టారెంట్లలో ఎక్కువ రేట్లు తీసుకుంటారని, అదేవిధంగా హోం స్టేలో ఉన్నవారికి ఖర్చు తగ్గుతుందన్నారు. అదేవిధంగా భద్రత ఉంటుందని ఆయన అన్నారు. హోమ్ స్టే ఏర్పాటు చేసుకున్నవారు మీకు నచ్చినవారికి అద్దెకివ్వవచ్చని ఆయన అన్నారు. హోమ్ స్టే లు ఏర్పాటు చేసేవారు అద్దెకిచ్చే రూములు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. హోం స్టేలు ఏర్పాట్లు బినామీలు లేకుండా ఈ ప్రాంత గిరిజనులకు మాత్రమే అనుమతించాలని గిరిజనులు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ఎంపీపీ సార్ల లలిత, జడ్పీటిసి గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ ఎల్ రవికుమార్, టూరిజం శాఖ నోడల్ అధికారి ప్రసన్న లక్ష్మి, అల్లూరి సీతారామరాజు జిల్లా టూరిజం అధికారి దాసు, తహసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో కిషోర్ కుమార్, మేనేజర్ రాజ్యలక్ష్మి, ఈఈ రవికుమార్, డిఈ చైతన్య, సర్పంచులు పి.వెంకటరమణ, ఏపీఎం దుర్గాప్రసాద్, ఉపాది హామీ పథకం ఏపీవో మణికుమారి, టీచర్లు,కూటమి నాయకులు పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు,మహిళా సంఘాలు, గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.

# ప్రతి ఐటీడీఏ ప్రాంతాన్ని ఒక జిల్లా చేయాలి

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రతి ఐటీడీఏ ప్రాంతాన్ని ఒక జిల్లా చేయాలని,జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసామని జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ మొడియం శ్రీనివాసరావు చైర్మన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతం అంతా ఒక జిల్లాగా లేదా రెండు మూడు జిల్లాలుగా చేయాలని 2014 నుండి ఆదివాసీల డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం పూర్వపు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాన్ని, విలీన మండలాలను కలిపి ఒక జిల్లా చేయాలనేది మొదటి నుంచి తమ డిమాండ్ అని అన్నారు. అలా కుదరకపోతే పోలవరం, రంపచోడవరం రెండు నియోజకవర్గాల ను కలిపి రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో ఆదివాసి జిల్లా చేయాలనేది ప్రస్తుత డిమాండ్ అని తెలియజేశారు. పోలవరం నియోజకవర్గాన్ని ఒక జిల్లా చేసేటట్లయితే బుట్టాయిగూడెంను జిల్లా కేంద్రంగా చేయాలని ఆయన కోరారు. అలాగే గోపాలపురం, కొయ్యలగూడెం, టీ నర్సాపురం మండలాల్లో ఉన్న 28 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మత్స్యకారులకు మొంధా తుఫాన్ నష్టపరిహారం చెల్లించాలి






### – తుఫాను బాధితుల రేషన్ మరియు నగదు పంపిణీపై సమగ్ర విచారణ జరిపించాలి

### – భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

**కాకినాడ,మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ప్రకటించిన తుఫాన్ బాధితులకు 50 కేజీల బియ్యం మూడు వేల రూపాయల నష్ట పరిహారం కాకినాడ నగరంలో ఉన్నటువంటి అర్హులైన మత్స్యకార కుటుంబాలకు చెల్లించడంలో జాప్యం మరియు అవకతవకలపై విచారణ జరిపించి బాధితులకు తక్షణమే చెల్లించాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ డిమాండ్ చేశారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ప్రజా పరిపాలనలో బలహీనపడ్డారని, తుఫాన్ బాధితుల సంక్షేమం చూడటంలో వెనుకబడ్డారని ఆరోపణ చేశారు. తుఫాన్ షెల్టర్లలో సదుపాయాలపై అనపర్తి ఎమ్మెల్యే వస్తే తప్ప చూసుకోలేని దౌర్భాగ్య స్థితిలో నగర పరిపాలన ఉందని తెలిపారు. ప్రతి ఏటా వేట నిషేధ సమయంలో చెల్లించాల్సిన నష్టపరిహారంలో కూడా పారదర్శకత లోపించడం జరుగుతుందని, మత్స్యకారుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. కాకినాడ కలెక్టర్ వారు తుఫాన్ బాధితుల ఆవేదనను అర్థం చేసుకుని సమగ్ర విచారణ జరిపించి నష్ట పరిహారం అందేటట్టు చూడాలని కోరారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ జాయింట్ కలెక్టర్ మరియు డిఆర్ఓ అందుబాటులో లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ కె.వెంకటరమణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరలోపేటకు చెందిన బాధితులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ప్రగతి నారీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు జీవన, పోలమ్మ, చంటమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్‌కి సీసీ కెమెరాలు బహుకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో సిఎస్ఆర్ ప్రోగ్రాంలో ఐడిబిఐ పెద్దాపురం బ్యాంక్ గర్ల్స్ హైస్కూల్‌కి సిసి కెమెరాలు, కంప్యూటర్ సిస్టమ్,టేబుల్స్, చైర్స్ సుమారు 1,50,000/- విలువైన ప్రయోజనాలు సమకూర్చినట్లు స్కూలు ప్రధానోపాధ్యాయులు బి.జె. రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ×ఐదీ× సీనియర్ రీజినల్ హెడ్ మరియు జనరల్ మేనేజర్ కన్వదేవ్ దాస్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ దుర్గాజీ, గర్ల్స్ హై స్కూల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో పద్మశ్రీ డాక్టర్ ఇ.కె. జానకి అమ్మల్ జయంతి వేడుకలు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ.జీ కళాశాల, శక్తి" జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ ఇ.కె. జానకి అమ్మల్ 128 వ జయంతి ఉత్సవాలు జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ పద్మశ్రీ డా? జానకీ అమ్మల్ భారత దేశంలో చెరుకు సాగు అభివృద్ధికి ఎంతో కృషి చేసిన అంతర్జాతీయ ఖ్యాతి గడించిన వృక్ష శాస్త్రవేత్త అని కొనియాడారు. పద్మశ్రీ డా. అమ్మల్ వంటి శాస్త్రవేత్తల ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ పరిశోధకులుగా ఖ్యాతి వహించాలని ఆకాంక్షించారు. కళాశాలలో పరిశోధనలకు అన్ని వసతులను కల్పించామని తెలియజేసారు.

"శక్తి" జాతీయ స్థాయి స్వచ్ఛంధ సంస్థ జాతీయ సమన్వయ కర్త డా? పద్మావతి వానపల్లి మట్లాడుతూ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో విశేష కృషి చేసిన మహిళలను గుర్తించి సత్కరించి తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్యాంపస్ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విజయనిర్మల జీవశాస్త్రాల అభివృద్ధికి ఆదిత్య డిగ్రీ కళాశాల కృషిని అభినందించారు. ఆదికవినన్నయ యూనివర్శిటీ ఎమ్.ఎస్.ఎన్.క్యాంపస్ ఆంగ్ల ఆధ్యాపకురాలు జి.రాధా మాధవి శక్తి సంస్థ కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాదు విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ రాశింగం కీలక ఉపన్యాసం చేస్తూ డా? అమ్మల్ పరిశోధనలను లోతుగా తెలియజేసారు.

ఈ సందర్భంగా ఆయన బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్ష్యాలను వృక్షశాస్త్రంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలను వివరించారు. రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీకళాశాల అధ్యాపకురాలు డా.సారా పాలపర్తి కళాశాలలో విద్యార్థులను పరిశోధనలలో ఎలా భాగ స్వామ్యులను చేయవచ్చో సోదాహరణంగా వివరించారు. ఈమె వివరణ విద్యార్థులను ఆకర్షించింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను, ఆహ్వానితులకు జ్ఞాపికలను డాక్టర్ నాయుడు చేతులమీదుగా అందజేసారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సి.సత్యన్నారాయణ, మైక్రోబయొలజీ విభాగం అధ్యాపకులు అనిల్, డి.మాధవిరత్న ప్రియ, కె.సుభాషిణి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల మైక్రో బయోలజీ మరియు ఫిషరీస్ విద్యార్థులు పాల్గొన్నారు. లవణ్యా రెడ్డి వందన సమర్పణ చేసారు.

# నల్లాకులవారిపాలెం వద్ద రోడ్డు ప్రమాదం.. ఇరువురికి గాయాలు..





పెరవలి, మేజర్‌న్యూస్ : నల్లాకులవారిపాలెం వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారిపై నవంబర్ 6 వ తేదీ గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రావులపాలెం నుండి తణుకు వైపు వెళ్తున్న ఐచర్ వ్యాన్ ముక్కామల గ్రామానికి వివాహం నిమిత్తం వచ్చి తిరిగి ఇంటికి వెళుతున్న నిడదవోలు మండలం తీరుగూడెం గ్రామానికి చెందిన కప్పల వెంకట్రావు, ఆయన కుమార్తె పాక భారతి వెళ్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటన జరిగిన వెంటనే పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పోలీస్ వారు కేసు నమోదు చేసి ఐచర్ వ్యాన్ ను దాని డ్రైవర్ను పెరవలి పోలీస్ స్టేషన్కు తరలించారు.

ఈ సెంటర్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సంగతి తెలిసిన పెరవలి పోలీస్ వారు ఇక్కడ హైవేపై వేగనిరోధక డ్రమ్ములను కూడా ఏర్పాటు చేశారు.

జాతీయ రహదారి నుండి ముక్కామల వైపు వెళ్లే రహదారి జంక్షన్ ఇక్కడ ఉండటం ముక్కామల నుండి తణుకు వెళ్లేవారు ఈ జాతీయ రహదారిని క్రాస్ చేయటం వల్ల ఇక్కడ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిపై తగు చర్యలు తీసుకోమని స్థానికులు హైవే అధికారులకు పలు దఫాలుగా విన్నవించినప్పటికి హైవే అధికారుల నుండి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరిగే స్థలం కాబట్టి ఇక్కడ జాతీయ రహదారి మధ్య ఉండే డివైడర్స్‌లో సెంటర్ రెడ్ లైట్ బ్లింకర్స్, హైమాస్క్ లైట్లు వేయమని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం కన్వీనర్ సలాది ఉదయభాస్కర రావు హైవే అధికారులను కోరారు.

# అంతర్జాల పక్ష పత్రికల సంపాదకుడు

**జి.సోమేశ్వరరావుకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డు**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ కార్యాలయాధికారిగా సేవలందిస్తున్న "శంఖారావం మరియు తెలుసుకుందామా.." అంతర్జాల పక్ష పత్రికల సంపాదకుడు జి. సోమేశ్వరరావుకు చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ ఫౌండేషన్ (ఎన్.జి.ఓ) ఆర్గనైజేషన్ సంస్థ సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న వారికి ప్రతి సంవత్సరం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, మదర్ థెరిసా, బి.ఆర్. అంబేద్కర్ మొదలైన విశిష్ట వ్యక్తుల పేరుతో గత 8 సంవత్సరాల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వారు చేసే సేవలకు మరింత ప్రోత్సాహంఅందించడం ఆనవాయితీగా జరుగుతున్నది. అందులో భాగంగా ఈసంవత్సరం శ్రీగండికోట సోమేశ్వరరావుకు (జర్నలిజం) సంపాదకీయం విభాగంలో శంఖారావం మరియు తెలుసుకు ందామా.. అంతర్జాల తెలుగు భాషాభివృద్ధి ఆధ్యాత్మిక పక్ష పత్రిక ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలకు గాను ఈ 2025 సంవత్సరానికి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డు లభించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా గండికోట సోమేశ్వరరావుకు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఎం.బి.శ్రీనివాస్, ప్రో.వైస్ ఛాన్సలర్లు డా.ఎస్. రమాశ్రీ,డా. ఆదిరెడ్డి రమేష్, డా. రవితంగజన్, రిజిస్ట్రార్ డా.జి. సురేష్,వివిధ విభాగాల డీన్‌లు ఆఫీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



# మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది



**– చైర్ పర్సన్ అలమండ**

**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** మత్స్యకారుల ఆర్థికపరిపుష్టు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో నిరంతరం కృషి చేస్తున్నారని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. గురువారం ఏలూరు ప్రాజెక్టు వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై చలమయ్య మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టు కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణ మందా తుఫాను పెను ప్రమాదం నుంచి రాష్ట్రానికి ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా రాత్రి పగలు కష్టించి అన్ని శాఖల అధికారులను సమన్వపరిచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అప్రమత్తత చేశారన్నారు.

అలాగే తుఫాన్ కారణంగా ఉపాధి కూలిపోయిన మత్యకారులకు కుటుంబానికి 50 కేజీలు బియ్యం, వారికే దక్కుతుందన్నారు. అలాగే మత్స్యకారుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నార న్నారు. ప్రధానంగా ఏలూరు ప్రాజెక్టు పై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు ప్రాజెక్టులో 30 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు.

నిరంతరం ప్రమాదాల అంచున జీవిస్తున్న మత్స్యకారులకు బీమా సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా మత్స్య శాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బుదిరెడ్డి గోపాలకృష్ణ, ముది నారాయణస్వామి, ఏలేరు నీటి సంఘం అధ్యక్షులు ఎస్వీవి సుబ్బరాజు, ఉభయగోదావరి మత్స్యకార సంఘం అధ్యక్షులు బి రంగారావు, ఉప్పాడ మత్స్యశాఖ అధికారి వి కృష్ణారావు, పి శ్రీనివాస్, తాళ్లరేవు అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.లావణ్య,తుని మత్స్యశాఖ అధికారి సిహెచ్ ఉమామహేశ్వరరావు, వేట్లపాలెం మచ్చి శాఖ అధికారి ఆర్.నూకరాజు, ఉప్పాడ మత్స్యశాఖ అధికారి శివరామకృష్ణ, కుసరాజు, రాజేంద్ర గౌరీ శంకర ఫిషర్ మాన్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితురాలుకు న్యాయం చేయరా?



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో తుఫాన్ బాధితుల సర్వేలో వర్షాలకు నష్టపోయిన బాధితులకు న్యాయం జరగలేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామపంచాయతీ పెద్ద రమణయ్య పేట గ్రామానికి చెందిన బొరగా రామలక్ష్మి తాటాకిల్లు మొంథా తుపాన్ కారణంగా కురిసిన వర్షాలకు మట్టి గోడలు నేలమట్టమయినట్టు బాధితురాలు వాపోయారు. తుఫాను తర్వాత తమ గ్రామానికి అధికారులు చూసి చూడనట్టు వచ్చి వెళ్ళిపోయారని, ఎలా జరిగింది, ఏం జరిగిందో బాధితులను అధికారులు అడిగి తెలుసుకోలేదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు తమ గ్రామానికి ఎప్పుడో ఓట్లు కోసం వచ్చారు తప్ప, మళ్లీ ఎప్పుడు రాలేదని గ్రామస్తులు వాపోయారు. తమ గ్రామానికి సరైన రోడ్డు నిర్మాణం లేదని, వర్షం వస్తే తమ గ్రామానికి రావడానికి అందరు ఇబ్బందులు పడతారని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు బొరగా రామలక్ష్మి మాట్లాడుతూ తనకు ఇద్దరు సంతానమని, పిల్లలు పుట్టిన తర్వాత భర్త మరణించి రెండు సంవత్సరాలు అవుతుందని తెలిపారు. తన కొడుకు, కూతురు పిల్లలతో రాత్రి వేళల్లో తాటాకింట్లో భయం భయంగా కాలం గడపల్సిన పరిస్థితి ఏర్పడిందని రామలక్ష్మి కన్నీటితో తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తన కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## శుభ్రమైన బ్రష్‌తో దంతాల సంరక్షణ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శుభ్రమైన బ్రష్ వినియోగించడం వలన సహజ దంతాలను కాపాడుకోవచ్చని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రోజూ ఉదయం, రాత్రి పడుకోబోయే ముందు పళ్ళను శుభ్రపరచాలన్నారు. అయితే కొందరు సోచలు వంగిపోయినా, రంగు మారినా, బిరుసుగా ఉన్నా బ్రష్ మార్చరన్నారు. దీనివలన చిగుళ్ళు దెబ్బ తినడంతోపాటు నోట్లో హానికర బ్యాక్టీరియా పెరుగుతుం దన్నారు. తోమిన తర్వాత బ్రష్‌ను శుభ్రంగా నీటితో కలగా లన్నారు. మూడు లేక నాలుగు నెలలకోమారు బ్రష్ మార్చాలన్నారు. ఒకరి బ్రష్‌లను మరొకరు వాడరాదన్నారు. అదేవిధంగా బ్రష్‌లను గాలి తగిలేచోట ఉంచాలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ, రేలింగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్వాలా తోరణంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ విశ్వేశ్వర చంద్రశేఖర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా కృత్రికా నక్షత్రం రోజు గురువారం రాత్రి జ్వాలతోరణం కార్యక్రమం దేవస్థానం కార్యనిర్వా హణాధి కారి కే.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్ర మంలో భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.